
నారద నారది
జగన్మణి చిత్రము
ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్ విడుదల



సూరిబాబు, యుమామహేశ్వరరావు,
లింగమూర్తి, జి. ఎస్. సూరి, విశ్వనాథం,
రాజ్యం, చంద్రకళ సౌదామిని.

నటించిన

## —: నారద నారది :—

నారదుడు బ్రహ్మచారి, ఒక నాడు సత్యాకృష్ణుల లీలా విలాసాలు చూచాడు. ప్రపంచం అంతా అడ్డుగా నడుస్తున్నట్టు ఆశ్చర్యపడ్డాడు. అది సంసారమనీ, సంసారజ్ఞానం తనకు లేదని చివరకు తెలుసుకున్నాడు. ఆనాడు శ్రీమతిని తనకు దక్కనీయకుండ చేసినందుకు కృష్ణుడిని నిందించాడు. అదేమిటంటే:అంబరీషుడి కూతురు శ్రీమతి చాల అందమైన పిల్ల. చిన్నప్పటినుంచి మహావిష్ణునే పెండ్లి చేసుకోవాలని ఉంటుంది. నారదుడు పర్వతుడు ఇద్దరూ ఆమెను పెండ్లిచేసుకోవాలంటారు. అంబరీషుడు స్వయంవరానికి రమ్మంటాడు. నీముఖం కోతిముఖంలాగా కనిపించాలి అంటే నీముఖం గాడిద ముఖంలాగా ఉండాలని నారదుడు, పర్వతుడు ఒకరినొకరు నిందించుకుంటారు. స్వయంవరంలో శ్రీమతి పూలహారాన్ని మహావిష్ణువు అంగీకరించి ఆమెను తనలో లీనంచేసుకుంటాడు. అదంతా తమ మహోపకారమే అని నారదుడు కృష్ణుడిని దెప్పి. ఇప్పుడైనా సంసారజ్ఞానం ఇచ్చి జ్ఞానసంపూర్ణుని చేయవలసిందని కోరతాడు. వసంతకుడి సాయంలో క న్య కో స ం బ య లు దే ర తా డు. సన్యాసివేషంచూచి పిల్లనివ్వరు. తరువాత పెండ్లి కొడుకు వేషంలో ప్రయత్నిస్తాడు. అదీ ఫలించలేదు. ఇదికాదని గాం



ధర్మపద్ధతిని పిల్లలను ముఖాముఖగా పల్కరించడం అరంభిస్తాడు చిక్కులపాలవుతాడు. ఛీ అని కృష్ణుడిని నిందించి పోయి ఒక చెరువులో పడతాడు. ఆడదానిగా మారిపోతాడు. ఆమెపేరె నారది, నారమ్మ.

నారది నారమ్మ ఆచెరువుదగ్గరనే కనిపించిన ఒకచాకలి కొండడిని పెళ్లిచేసుకుని హాయిగావుంటుంది. ఊళ్లో అందరు కొండడికే బట్టలువేయడం మొదలుపెట్టారు. పేరికిఅసూయ కలిగింది. కర్ణాన్ని మంచిచేసుకొని పేరి పన్నాగాలు పన్నడం ఆరంభించింది, నారమ్మకి పిల్లలంటే సరదా. తనకు పిల్లలనియ్యమని ఒక యోగిని కోరుతుంది. ఎంతమంది కావాలని యోగి అడుగుతాడు. ఎగతాళికిగా ముగ్గురు పదిమంది అంటుంది నారమ్మ. ఒక దానిమ్మపండునిచ్చి ఎన్ని గింజలు తింటే అంత మంది పిల్లలు కలుగుతారు పొమ్మని మాయమైపోతాడు, నారమ్మకి 60 మంది పిల్లలు, దానితో పేదరికము, కష్టాలు, అన్నీ వస్తాయి. గట్టున పెట్టిన బట్టలమూట మాయమైపోయి పోతుంది. తిట్లూ, కొట్లూ! గంజికిలేక పిల్లలు మలమల మాడుతుంటారు. ఒకరి తరువాత ఒకరు పిల్లలు చచ్చిపోతుంటారు. గుక్కెడు నీళ్లకులేక నారమ్మ పరుగుపెడుతుంది. తరువాత ఏమవుతుందో చూడండి.

శుభం!





## 1. సత్యభామ

నోములపంటగదా నా
  నోములపంటగదా నా
పతియనురాగము - సతతముగాంచుట ॥ నో ॥

ఆ తెలిచూపుల - అనురాగపుకళ
ఆచిరునవ్వుల - వెన్నల తళతళ
అంతయు నాదై - అలరారుటనా ॥ నో ॥

అరమరలెరుగక - అనగిపెనంగుచు
కొదవలు లేనటు - కూడియాడుచును
కలకాలము నీ — గతినిగడుపుటిది ॥ నో ॥

## 2. నారదుడు

ఊహాతీత మహా యేమిది
విపరీతము మది విహ్వలమైనది ॥ నా ॥
నడలోకులుకో నగవులతళుకో
నాతికనులలో నవ్వే ఝళుకో
అపూర్వమగు నొక సంచలనముమది
నావేశించెను నిముసములో

ఆకారమె నన్నాకర్షించెనో
చూపులె త్రాళ్ళయిచుట్టి లాగునో
మాటికి సతికై మనసుపరుగులిడు ఆహా.
జయనారాయణ హే నారాయణ



పాపవిదూరా భక్తాధారా
పరమసుందరా కారా సుందరాకారా
జయనారాయణ హేనారాయణ.

3. శ్రీమతి

నామనసువంటిది నీమనసైతే
నానోము ఫలియించురా ఓనాస్వామి
ఊరకుండగలేక గోటనేదో వ్రాసిన
నీరూపమే తోచురా నాస్వామి
సృతిగూడి నును బేర్కొని పాటపాడిన
నాతోడ పాడినట్లుండురా ఓనాస్వామి॥

4. శ్రీమతి

కోరికలన్నీ పూలుగజేసి
కోటినోములు ఒకదారము జేసి
కూర్చితినీ హారమునీకై
కోరికోరి మనసార కేరుచునూ
నాథాజగన్నాథా॥

నీకై కూర్చిన యీహారము
నీకు స్వయంవరహారమె యగునో
నాకుయమపాశమె యగునో

నీవేతప్ప నితఃపరమెరుగను
ఇదిగోహారము గైకొను దేవా
దేవా దేవా॥





5. సత్యభామాశలులు

నారదుడు పెండ్లికుమారుడైనాడు
వేరారె కనులార వీక్షింపనేడు ॥ నా ॥
కాషాయములదీసి
కలికిదుస్తులు వేసి
తులసిపేరులరోసి తళుకుహారాల్ వేసి
కలికికస్తూరితో తిలకంబుసవరించి
సన్యాసి సంసారి కాబోవుచున్నాడు ॥ నా ॥
జడబిక్కు విడదీసి జారుగాముడి వేసి
జలతారుతలపాగ ధరియించినాడు
వీణాతంత్రులవీడి హృదయతంత్రులపాడి
మూడులోకాలను మురిపించుతాడు ॥ నా ॥

6. నారదుడు

ఓహో చిన్నదానా బలేమంచిదానా
కులుకు నడకలదాన తళుకు నవ్వులదానా
జెళుకు చూపులదాన మందయానా ॥ఓహో॥
జారుపయ్యెటలోన ఓరచూపులలోన
తీరైనభావాలదానా కుందరదనా ॥ ఓ ॥

7. నారది

చిగురులుతిని పొగరెక్కితివా
వెగటుకూతలివి ఏలా కోకిలా
వగరుగొంతు విడవేలా॥



తుమ్మెదపూవున జుమ్మనిర్వాలగ
ఇమ్ము జేసెనీపాటేనా కోకిలా
సమ్మతించె నీమహిమేనా॥
గెంటనిప్రేమను జంట జంటలయి
కంటీవే జీవుల కలకలలూ కోకిలా
వింటివె వారల గుసగుసలూ.

## ౮. చాకలివాళ్ల పాట

ఎయిరా సూస్తవేరా
సాకిరేవంటేను సామాన్యమా
యీలోకాలమైలంతా పోగొట్టుకాది ॥ఎ॥
గొప్పోళ్ళ యిళ్ళలో కుళ్ళంత యిక్కడా
తీరిమానేతుల్లో తెల్లనౌతాది,
మాబల్లసల్లంగ మాబానసల్లంగ
ఊరిలోమైలంత ఉతికేయలేమా ॥ఎ॥
కాకినైనాగాని కట్టి ఏండాబెట్టి
హంసలాగున్నట్టు ఉతికివేయలేమా ॥ఎ॥
ఆకాశమైనాను సాకిరేవుకువస్తే
మబ్బుసాటుగజేసి మడబెట్టలేమా ॥ఎ॥
ఈశ్వరుడిమెడమీద ఏనాటిదో మచ్చ
మారేవుకొస్తేను మాయమైపోదా ॥ఎ॥
చందమామాలోని కందెనామైలంత
యీరేవులోకొస్తే ఎగిరిపోకున్నా ॥ఎ॥

Subba Reddy



## 9. నారది

ఇలాంటిసుఖములు కలవా కలవా ।
మనకలాంటివలపులు లేవా లేవా ॥ ఇలాంటి ॥

గాలిసోకినా చేనులు సోలును
తూలనదేమో గుసగుసలా ॥ ఇలాంటి ॥

తుమ్మెదవాలినపూవులు వీడును
అది ఏకౌగిలియేమోహో హో ॥ ఇలాంటి ॥

సూర్యకాంతికా తామరనవ్వును
అహాహా అహాహా కితకితలు ఔనేమో
చక్కిలిగింతలు ఔనేమో

## 10. నారదుడు

ఏమనిపాడుదునో
ఏమనిపాడుదు ఎటుకొనియాడుదు
నీమహిమనుగల ప్రేమవిలాసము ॥ ఏ ॥

అష్టవిధాలను కష్టపెట్టినా
ఇష్టములడిగిన యట్టులిచ్చినా
అంతాప్రేమయె ఆర్తిహారణమే

భక్తజనావళిపాలనకొరకే ఏమని ॥
హేగోవిందా మురారి
జై గోవిందా జై కృష్ణా.

The Modern Printers, Madras. Q.H M.S. 222 C. 5000 30-3-46